జిల్లా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 15 : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా హనుమకొండలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శుక్రవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా కిట్స్ లైబ్రేరియన్ ఇంద్రసేనారెడ్డి పాల్గొని ప్రారంభించారు పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని పాఠకులు, విద్యార్థులకు సూచించారు. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రమౌళి హాజరై విద్యార్థులకు పుస్తకాల గొప్పతనం గురించి వివరించారు. అనంతరం పాటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి శశిజాదేవి, డిప్యూటీ లైబ్రేరియన్ కరుణకుమారి, లైబ్రేరియన్స్ మన్సూర్, పురుషోత్తం రాజు, జూనియర్ అసిస్టెంట్ సంతోష్‌కుమార్, టైపిస్ట్ కుమారస్వామి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రైల్వే జోన్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి ప్రభు చరణ్

రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

కాజీపేట, నవంబర్ 15 : రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రైల్వే మజ్దూర్ యూనియన్ జోన్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి ప్రభుచరణ్ అన్నారు. కాజీపేటలోని వివిధ రైల్వే కార్యాలయాల్లో యూనియన్ నాయకులు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం రైల్వే ఐఐపీ లాంజ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాజీపేటలో త్వరలో ఏర్పాటు కానున్న వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్, కోచ్ ఫ్యాక్టరీలోను ప్రైవేటీకరణను ప్రోత్సహించేందుకు రైల్వే అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తుందని, దీన్ని అడ్డుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆర్ఎంయూ జోనల్ ఏజీఎస్ సూర్య మల్లేశ్వర్‌రావు, జోన్ వైస్ ప్రెసిడెంట్ సదానందం, కోశాధికారి రామారావు, కృష్ణ పాల్గొన్నారు.

కులగణనను సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూరు, నవంబర్ 15 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుటుంబ, కులగణన సర్వేను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ సూచించారు. శుక్రవారం ఆత్మకూరులో కుల గణనపై సర్వేపై ఆయన ప్రచారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేశ్, కార్యదర్శి చుంచు నరేశ్, గిన్నారపు శ్రీకాంత్, మాదాసి కిరణ్, మాజీ సర్పంచ్ సాంబయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED TELECALLERS

jobs Apply Now!

★URGENT REQUIREMENT for ICICI HDFC AXIS INDUSIND BANK'S DSA PERSONAL LOANS EXPERIENCE AND FRESHER FEMALE TELE-CALLERS SALARY+INCENTIVESJOB LOCATION: HANAMKONDA, CONT: +91 9398286149.
NTW-7705

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338958-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

వరంగల్ : భద్రకాళీ ఆలయంలో కోటి పోగుల దీపం వెలిగిస్తున్న ఈవో, భక్తులు

ఐనవోలు: ఐలోని గుట్టపై అఖండ జ్యోతి వెలిగిస్తున్న ఎస్సై శ్రీనివాస్, ఈవో నాగేశ్వర్‌రావు, అర్చకులు

భీమదేవరపల్లి : కొత్తకొండ ఆలయం కోనేరులో కార్తిక పౌర్ణమి సందర్భంగా వెలిగించిన దీపాలు

కనుల పండువగా 'కార్తిక' వేడుకలు

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు మహిళలు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 15 : చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరాలయంలో కార్తికపౌర్ణమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు స్వామి దర్శనం కోసం బారులు తీరారు. రెండు వేల మంది దంపతులు రుద్రాభిషేకాలు నిర్వహించారని ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. సాయంత్రం లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి దంపతులు, ఆర్యవైశ్య నాయకుడు గట్టు మహేశ్‌బాబు, మున్నూరుకాపు సంఘం నాయకుడు మాడిశెట్టి సాంబయ్య తదితరులు ఉసిరికొమ్మ పూజ, తులసీ పూజ నిర్వహించి ప్రారంభించారు. కార్యక్రమంలో గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు వెంకటేశ్వర్లు, వరంగల్ విద్యుత్ శాఖ విజిలెన్స్ ఎస్పీ జనార్దన్, తోట పవన్, రంజిత్‌రెడ్డి, ఆలయ ఈవో వెంకటయ్య, ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ, ఫెస్టివల్ ఆఫీసర్ అనిల్‌కుమార్ ఉన్నారు.


హనుమకొండ చౌరస్తా : వేయిస్తంభాల గుడిలో లక్ష దీపోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, మేయర్

భద్రకాళీ ఆలయంలో జ్వాలా తోరణం

వరంగల్ : భద్రకాళీ ఆలయంలో జ్వాలా తోరణం వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి-జ్యోతి దంపతులు ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తొలుత జ్వాలా తోరణం కింది నుంచి శివపార్వతుల విగ్రహాలను ఊరేగించారు. అలాగే భక్తులు కోటి పోగుల దీపం వెలిగించారు. అనంతరం భక్తులు జ్వాలా తోరణం కింది నుంచి నడిచారు. ప్రధాన అర్చకుడు శేషు, ఈవో శేషుభారతి పాల్గొన్నారు.

ఐలోని దేవుడి గుట్టపై అఖండజ్యోతి

ఐనవోలు : ఐనవోలు దేవుడి గుట్టపైన అఖండ జ్యోతి దేదీప్యమానంగా భక్తులకు దర్శనమిచ్చింది. దక్షణ భాతరదేశంలో కార్తిక పౌర్ణమి రోజు గిరిపైన అఖండజ్యోతి వెలిగించే నాలుగో దేవాలయం ఐనవోలు. ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, ఎస్సై శ్రీనివాస్, ముఖ్య అర్చకుడు ఐనవోలు మధుకర్ శర్మ ఆఖండ జ్యోతిని వెలిగించారు. ఈ దివ్యజ్యోతి సుమారు 10 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాల ప్రజలకు కనిపిస్తుంది. అలాగే దేవాలయం ఆవరణంలో జ్వాలా తోరణం ఏర్పాటు చేశారు. జ్వాలా తోరణం గుండా స్వామి వారిని పల్లకీలో తీసుకెళ్లారు. అర్చకులు పాతర్లపాటి నరేశ్‌శర్మ, దేవేందర్, వేద పండితులు పురుశోత్తమశర్మ, విక్రాంత్ వినాయ్‌జ్యోషి, భానుశర్మ, మధుశర్మ, రాజు, శ్రీకాంత్, కన్నయ్య, రాజు, రాజు పాల్గొన్నారు.

గ్రామాల్లో కార్తిక పౌర్ణమి వేడుకలు

ఆత్మకూరు/దామెర/శాయంపేట/ఎల్కతుర్తి/భీమదేవరపల్లి/మడికొండ/హనుమకొండ : ఆత్మకూరులోని పంచలింగాల శివాలయంలో కార్తిక పౌర్ణమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. దామెర మండలంలోని ఊరుగొండ శివనాగేంద్రస్వామి ఆలయంలో భక్తులు మొక్కులు చెల్లించారు. ఎస్సై కొంక అశోక్ బందోబస్తు నిర్వహించారు. పులుకుర్తి శివాలయం, ల్యాదెళ్ల భోగేశ్వరాలయం, కోగిల్వాయి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాయంపేటలోని మత్స్యగిరిస్వామి దేవాయలం, వెంకటేశ్వర శివమార్కండేయస్వామి ఆలయం, పెద్దకోడెపాక రాజరాజేశ్వర స్వామి ఆలయం, గట్లకానిపర్తి శివాలయంలో భక్తులు పూజలు చేశారు. భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలోని కోనేరులో సహస్ర దీపాలను దేదీప్యమానంగా వెలిగించారు. మడికొండ మెట్టుగుట్టపై స్వయంభూ లింగేశ్వరస్వామికి ప్రాతఃకాల మహాన్యాస రుద్రాభిషేకం చేసి భక్తులకు దర్శనం కల్పించారు. హనుమకొండలోని సాయిబాబా మందిరంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాల్లో 150 మంది దంపతులు పాల్గొన్నారు.

దామెర : భక్తులతో కిటకిటలాడుతున్న ఊరుగొండ శివనాగేంద్రస్వామి ఆలయం

శాయంపేట : ఆలయంలో రమాసత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహిస్తున్న భక్తులు

మడికొండ : మెట్టుగుట్టపై ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

గంజాయి తాగుతున్న నలుగురు విద్యార్థులపై కేసు

హసన్‌పర్తి, నవంబర్ 15 : గంజాయి తాగుతున్న నలుగురు విద్యార్థులపై కేసు నమోదైంది. సీఐ చేరాలు కథనం ప్రకారం.. నగరంలోని ఓ ప్రైవేట్ యూనివర్సిటీ హాస్టల్ వెనకాల కొంత మంది విద్యార్థులు గంజాయి తాగుతున్నారనే సమాచారం మేరకు హసన్‌పర్తి ఎస్సై శీలం రవి పోలీస్ సిబ్బందితో కలిసి గురువారం తనిఖీలు నిర్వహించారు. నలుగురు విద్యార్థులు గంజాయి తాగుతుండగా పట్టుకొని వారి నుంచి 24 గ్రాముల గంజాయి, తాగడానికి ఉపయోగించిన బాటిళ్లను సీజ్ చేశారు. వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

గంజాయి, నిందితులను చూపుతున్న సీఐ రమేశ్

12 కిలోల ఎండు గంజాయి పట్టివేత

ఇద్దరు నిందితుల అరెస్టు

భీమదేవరపల్లి, నవంబర్ 15 : సిద్దిపేట-హనుమకొండ రహదారిపై ముల్కనూరు సమ్మక్క-సారలమ్మ గద్దె సమీపంలో శుక్రవారం 12 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఎల్కతుర్తి సీఐ పులి రమేశ్ వెల్లడించారు. భీమదేవరపల్లిలోని ఠాణాలో ముల్కనూరు ఎస్సై నంద్రు సాయిబాబుతో కలిసి ఆయన మాట్లాడారు. ముల్కనూరు గ్రామ శివారులో ఎస్సై తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా, హనుమకొండ నుంచి హుస్నాబాద్ వెళ్తున్న ఆటో పోలీసులను చూసి ఆగింది. ఆటోలో ఇద్దరు వ్యక్తులు బ్యాగులతో పరుగెత్తడంతో అనుమానం వచ్చిన పోలీసులు వారిని పట్టుకున్నారు. బ్యాగులను తనిఖీ చేయగా 12 కేజీల ఎండు గంజాయి ప్యాకెట్లు లభించినట్లు తెలిపారు. నిందితులు ఒడిశా రాష్ట్రంలోని మల్కన్‌గిరి జిల్లా తరఫ్తార్ గ్రామానికి చెందిన ఫణి తనఫ్తార్, మరొకరు ఇదే జిల్లాలోని బెరీఖాన్ పల్లికి చెందిన సుభాష్ హల్దార్ అని తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. సమావేశంలో సిబ్బంది మోహన్‌బాబు, నాగేశ్వర్‌రావు, రమేశ్, ఖలీం పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం

మడికొండ, నవంబర్ 15 : మడికొండలోని వినాయక నగర్‌లో షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. మడికొండకు చెందిన నార్లగిరి వనమాల భర్త సమ్మయ్య 20 ఏళ్ల కిందటే మృతి చెందడంతో ఇళ్లల్లో పని చేస్తూ తన కూతురు శ్రావణితో పాటు వృద్ధురాలైన తల్లిని చూసుకుంటుంది. అయితే, శుక్రవారం షార్ట్ సర్క్యూట్‌తో బీరువాలోని దుస్తులు పూర్తిగా కాలిపోయాయి. ఫ్రిడ్జ్, టీవీ, కూలర్, వంట సామగ్రి కూడా కాలిపోగా స్విచ్ బోర్డుల్లో నుంచి మంటలు ఎగిసిపడ్డాయి. స్థానికులు వెంటనే గ్యాస్ సిలిండర్‌ను బయటికి తీసుకొచ్చి మంటలార్పడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సుమారు రూ.2లక్షల వరకు నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. తమ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు.

రైలు ఢీకొని రైల్వే ఉద్యోగి మృతి

శివకుమార్ (ఫైల్)

కమలాపూర్, నవంబర్ 15 : మండలంలోని ఉప్పల్ శివారులో ప్రమాదవశాత్తు కోర్బా ఎక్స్‌ప్రెస్ రైలు ఢీ కొని రైల్వే ఉద్యోగి రంపీసు శివకుమార్ (34) మృతి చెందినట్లు కాజీపేట రైల్వే హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ శుక్రవారం తెలిపారు. ధర్మసాగర్ మండలం మల్కపల్లి గ్రామానికి చెందిన శివకుమార్ రైల్వేలో టీఆర్‌డీ ఎలక్ట్రికల్ విభాగంలో పనిచేస్తున్నాడు. ఉద్యోగరీత్యా కరీంనగర్ జిల్లా జమ్మికుంట రైల్వే క్వార్టర్లలో నివాసముంటున్నాడు. విధుల్లో భాగంగా హసన్‌పర్తి-ఉప్పల్ రైల్వేస్టేషన్ల మధ్య ట్రాక్‌పై ఎలక్ట్రికల్ పనిచేస్తుండగా కోర్బా ఎక్స్‌ప్రెస్ ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. అతడికి భార్య, కుమారుడు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ వెల్లడించారు.

పీహెచ్‌సీలో మందులు ఎందుకు లేవ్?

- సిబ్బందిని ప్రశ్నించిన డీఎంహెచ్‌వో అప్పయ్య
- శాయంపేటలోని దవాఖాన పరిశీలన

శాయంపేట, నవంబర్ 15 : శాయంపేటలోని సర్కారు దవాఖానలో అన్ని రకాల మందులు ఎందుకు లేవని డీఎంహెచ్‌వో అప్పయ్య ప్రశ్నించారు. శాయంపేట పీహెచ్‌సీని శుక్రవారం ఆయన తనిఖీ చేసి రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. అలాగే పత్తిపాక, ప్రగతిసింగారం, నేరేడుపల్లి సబ్‌సెంటర్లను తనిఖీ చేసి రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మందులు అయిపోయిన వెంటనే పీహెచ్‌సీ వైద్యాధికారి ఆన్‌లైన్‌లో ఇండెంట్ పెట్టుకోవాలన్నారు. దవాఖాన పరిసరాలు బాగా లేవని, పంచాయతీ కార్యదర్శికి చెప్పి పారిశుధ్య చర్యలు తీసుకోవాలన్నారు. శాయంపేట పీహెచ్‌సీలో ల్యాబ్‌టెక్నీషియన్, ఫార్మసిస్టులు లేకపోవడంతో ఇబ్బందులు ఉన్నది వాస్తవమేనని, త్వరలో భర్తీ చేస్తామన్నారు. ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్లు ఏరియా ఆస్పత్రుల్లోనే జరుగుతాయన్నారు. శాయంపేట దవాఖాన 24 గంటల వైద్య సేవలు అందించాలన్నారు. ఆరేండ్లుగా దవాఖానలో రాత్రి వేళ వైద్య సేవలు అందడం లేదని రిపోర్టు ఉందన్నారు. జిల్లాలో 74 నూతన సబ్‌సెంటర్ల భవనాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే 21 నిర్మించారన్నారు. మండలంలో గట్లకానిపర్తి, కాట్రపల్లిలో నిర్మిస్తున్నట్లు చెప్పారు. 108 వాహనం డిసెంబర్ 10 లోపల శాయంపేటకు చేరుతుందని డీఎంహెచ్‌వో చెప్పారు. కార్యక్రమంలో వైద్యాధికారి సాయికృష్ణ, హెల్త్ అసిస్టెంట్ చలపతి తదితరులు పాల్గొన్నారు.

శాయంపేటలోని పీహెచ్‌సీలో రికార్డులు తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

రౌడీషీటర్లు పద్ధతి మార్చుకోవాలి

నయీంనగర్, నవంబర్ 15 : రౌడీషీటర్లు ఎలాంటి వివాదాల్లో తలదూర్చినా కఠిన చర్యలు తీసుకుంటామని కేయూసీ సీఐ రవికుమార్ హెచ్చరించారు. కేయూ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు ఆయన శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ వివాదాలకు దూరంగా ఉండాలని, సెటిల్‌మెంట్లు చేస్తే సహించేది లేదన్నారు. ప్రజలను భయాభ్రాంతులకు గురి చేస్తే పీడీ యాక్టు నమోదు చేస్తామన్నారు. ప్రజలకు రౌడీషీటర్ల నుంచి ఇబ్బందులు ఎదురైతే వెంటనే 100కు డయల్ చేయాలని సూచించారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ రవికుమార్

లబ్ధిదారులందరికీ చెక్కులు అందజేస్తాం

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

కాజీపేట, నవంబర్ 15 : కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులందరికీ త్వరలోనే చెక్కులను అందజేస్తామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. కాజీపేటలోని తహసీల్దార్ కార్యాలయg ఆవరణలో 31,47,48,61,62,63వ డివిజన్లకు చెందిన 48 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శుక్రవారం అందజేశారు. నియోజకవర్గంలోని ప్రజలకు ఏమైనా సమస్యలుంటే ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ బావ్‌సింగ్, కార్పొరేటర్లు జక్కుల రవీందర్, సంకు నర్సింగరావు, విజయశ్రీ, మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్లు అబూబక్కర్, సుంచు అశోక్ పాల్గొన్నారు.

ఇండోర్‌స్టేడియం అభివృద్ధికి కృషి చేస్తా..

హనుమకొండ చౌరస్తా : హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియం అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే నాయిని అన్నారు. శుక్రవారం ఆయన జేఎన్ఎస్‌ను పరిశీలించారు. ఇండోర్ స్టేడియం పెండింగ్ పనులు ఈ నెల చివరి వరకు చేయిస్తానని చెప్పారు. కలెక్టర్‌తో మాట్లాడి అత్యవసర పనులు జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. కలెక్టర్ ఫండ్స్‌తోపాటు తన నియోజకవర్గ అభివృద్ధి ఫండ్స్ నుంచి రూ.20లక్షలు డిసెంబరు వరకు మంజూరు చేస్తానన్నారు. తెలంగాణ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడు బొద్ది రెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సెక్రటరీ కామద్రి పవన్, తమ్మడపల్లి రాజు, పోరిక విజయ్‌కుమార్, కోచ్ కూరపాటి రమేశ్, శ్రీనివాస్, బాలకృష్ణ పాల్గొన్నారు.

గ్రూప్ -3 పరీక్షకు సర్వం సన్నద్ధం

- రేపు, ఎల్లుండి పరీక్షలు
- జిల్లాలో 38 సెంటర్లు.. 33,456 అభ్యర్థులు
- గంట ముందుగానే కేంద్రాల్లోకి అనుమతి

హనుమకొండ, నవంబర్ 15 : గ్రూప్ -3 పరీక్షలకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ నెల 17,18వ తేదీల్లో పరీక్షలు నిర్వహించేందుకు 83 సెంటర్లను ఏర్పాటు చేసింది. ఈ కేంద్రాల్లో 33,456 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారు. పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ ప్రావీణ్య ఇప్పటికే పలుమార్లు సమావేశం నిర్వహించి సూచనలు చేశారు. అభ్యర్థులు అరగంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. సమయం దాటిన తర్వాత ఎవరినీ కేంద్రంలోకి అనుమతించరు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు. 17వ తేదీ ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు పేపర్-1(జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్), మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 (హిస్టరీ, పాలిటిక్స్ అండ్ సొసైటీ) పరీక్ష ఉంటుంది. 18వ తేదీ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు జరిగే పేపర్-3(ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్) పరీక్ష నిర్వహిస్తారు. అభ్యర్థుల హాజరును బయోమెట్రిక్ విధానంలో నమోదు చేస్తారు.

విధుల్లో 606 మంది ఉద్యోగులు..

గ్రూప్- 3 పరీక్షల నిర్వహణకు 606 మంది అధికారులు, ఉద్యోగులు విధులు నిర్వర్తించనున్నారు. ఇందులో 83 సెంటర్లకు 83 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 500 మంది అభ్యర్థులు దాటిన సెంటర్లలో ఒక అసోసియేట్ చీఫ్ సూపరింటెండెంట్‌ను నియమిస్తారు. 90 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, 90 మంది అబ్జర్వర్లు, 13 మంది రూట్ ఆఫీసర్లు, 15 మంది జాయింట్ రూట్ ఆఫీసర్లు, 15 మంది ఫ్లయింగ్ స్క్వాడ్స్, 300 మంది ఐడెంటిఫికేషన్స్ ఆఫీసర్లు విధుల్లో పాల్గొంటారని కలెక్టరేట్ అధికారులు తెలిపారు. కాగా, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ హాల్‌టికెట్‌ను ఏ-4సైజ్ పేపర్‌లో కలర్ ప్రింట్ తీసుకోవాలి. హాల్‌టికెట్‌పై ఇటీవల దిగిన పాస్‌ఫోటోను అతికించాల్సి ఉంటుంది. హాల్‌టికెట్‌పై ఫొటో సరిగా లేకపోతే సదరు అభ్యర్థి గెజిటెడ్ అధికారితో అటెస్టేషన్‌తో మూడు ఫొటోలతో పాటు వెబ్‌సైట్‌లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని ఇన్విజిలేటర్‌కు అందజేయాలి. అభ్యర్థులు నలుపు, నీలం రంగు బాల్ పాయింట్ పెన్నులు, పెన్సిల్, ఎరేజర్, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ ఫొటో ఐడీ కార్డును మాత్రమే పరీక్ష హాల్‌లోకి తీసుకెళ్లాల్సి ఉంటుంది.

రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలకు వెంకటాపురం విద్యార్థులు

భానుప్రసాద్ బీ వైష్ణవి ఎం బెస్సీ

ఐనవోలు, నవంబర్ 15 : రాష్ట్ర స్థాయి అండర్-17 బేస్‌బాల్ పోటీలకు వెంకటాపురం విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం తాళ్లపల్లి రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే బేస్ బాల్ పోటీలకు పాఠశాలకు చెందిన జీ భానుప్రసాద్, బీ వైష్ణవి, ఎం బెస్సీ ఎంపికయ్యారు. విద్యార్థులు, ఫిజికల్ డైరెక్టర్ సుమలతను హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

జాతీయస్థాయి పోటీలకు శివకుమార్

శివకుమార్‌ను అభినందిస్తున్న కృష్ణారెడ్డి

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 15: మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి టోర్నమెంట్‌కు భీమారంలోని స్కై వైబ్రేట్ జూనియర్ కాలేజ్ సీఈసీ మొదటిసంవత్సరం విద్యార్థి ఆర్ శివకుమార్ ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్-17 ఎస్‌జీఎఫ్ఐ కబడ్డీ టోర్నమెంట్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా తరపున యాదాద్రి జిల్లా స్టేట్‌మీట్‌లో పాల్గొని బెస్ట్ క్రీడాకారుడిగా ఎంపికయ్యారు. అలాగే, రాష్ట్ర జట్టుకు కెప్టెన్‌గా ఎన్నిక కావడం విశేషం. ఈ సందర్భంగా శివకుమార్‌ను స్కూల్ డైరెక్టర్ కొత్త కృష్ణారెడ్డి, ఛైర్మన్ మొర్రి కుమార్‌యాదవ్, కాలేజీ డైరెక్టర్లు, లెక్చరర్లు అభినందించారు.

21 నుంచి లోక్ మంథన్ సదస్సు

మాట్లాడుతున్న నందకుమార్

హనుమకొండ, నవంబర్ 15 : ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు మంథన్ 2024 - అంతర్జాతీయ సదస్సు, సాంస్కృతిక ఉత్సవం హైదరాబాద్‌లో జరుగుతోందని ప్రజ్ఞా ప్రవాహ నేషనల్ కన్వీనర్ నందకుమార్ తెలిపారు. గురువారం బాలసముద్రంలోని సామ జగన్మోహన్ మెమోరియల్ హాల్‌లో ఆయన మాట్లాడారు. ఇది భారతీయ సాంస్కృతిక ఏకత్వాన్ని ప్రదర్శించే దేశంలోని అతిపెద్ద ఉత్సవమన్నారు. రెండేళ్లకొకసారి జరిగే ఈ ఉత్సవాలను ఈ సారి భాగ్యనగర్‌లోని శిల్పారామంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రకృతి జానపదుల గొప్పతనం లోకానికి చెప్పే లక్ష్యంతోనే ఈ లోక్ మంథన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలకు దేశం నలుమూల నుంచి ప్రముఖులతో పాటు రెండు వేల మందికి పైగా జానపద కళాకారులు హాజరవుతారని చెప్పారు. ఇప్పటికే ప్రీ లోక్ మంథన్ పేర అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు చేపట్టామని అందులో భాగంగా ఈ రోజు హనుమకొండలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో పాటు పద్మ అవార్డు గ్రహీతలు, తెలుగు పండితులు, విద్య, వ్యాపారవేత్తలు, కళాకారులు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో ప్రజ్ఞా భారతి తెలంగాణ ప్రాంత ఉపాధ్యక్షుడు మామిడి గిరిధర్, వరంగల్ అధ్యక్షుడు రామ్ గోపాల్ రెడ్డి, చామర్తి ప్రభాకర్, బుచ్చిబాబు, విశ్రాంత ప్రొఫెసర్ సంజీవ పాల్గొన్నారు.

డయల్ యువర్ ఆర్ఎంకు విశేష స్పందన

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 15 : వరంగల్ రీజియన్ పరిధిలో శుక్రవారం మధ్యాహ్నం 12 నుంచి 1 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ ఆర్ఎం కార్యక్రమానికి ప్రయాణికుల నుంచి విశేష స్పందన వచ్చింది. వివిధ ప్రదేశాల నుంచి ప్రయాణికులు ఫోన్ ద్వారా నేరుగా ఆర్ఎం డీ విజయభానుతో మాట్లాడి వారి సలహాలు, సూచనలు, సమస్యలు తెలియజేశారు. కాళేశ్వరం నుచి విజయారెడ్డి మాట్లాడుతూ హనుమకొండ నుంచి కాళేశ్వరానికి ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు నాన్ స్టాప్ బస్సులు కావాలని కోరారు. భూపాలపల్లి నుంచి హరికృష్ణ మాట్లాడుతూ సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్యలో భూపాలపల్లి నుంచి బస్సుల సంఖ్య ప్రయాణికుల సౌకర్యం కోసం పెంచాలని కోరారు. హనుమకొండ నుంచి సిద్దిపేటకు డీలక్స్ బస్సు నడుపుతున్నందుకు ప్రయాణికురాలు శైలజ కృతజ్ఞతలు తెలిపారు. సిద్దిపేటకు తక్కువ స్టాపులతో